శ్రీ శ్రీ పవివత్తు

# వేదాంత గ్రంథమాల

# KENOPANISHAD

*(In Telugu Verse)*

TRANSLATED BY

**Andipudi Somanatha Row,**

TELUGU PANDIT

SREE RAJAH RAVU CHALLAYYAMMA RAVU

High School, Pittapur.

2 JUL 1921

# కేనోపనిషత్తు.

[illegible] పద్యకావ్యముగ

పిఠాపురములోని శ్రీరాజా రావు చెల్లాయమ్మా

రావు హైస్కూలు తెనుగుపండితులగు

ఆదిపూడి సోమనాథరాయునిచే

రచింపబడినది.

1413
10178

మొదటికూర్పు 300 ప్రతులు.

Printed at the DHARMA SADHANI PRESS, and published by D. V. SURYAPRAKASA ROW, B. A., COCANADA.

PRICE 0-1-6. }
Including Postage. } [ ... రు 0-1-6.

# పీఠిక

ఇంతవరకు నా కోరిక పైన ఈశావాస్యోపనిషత్తును మ॥ రా॥ శ్రీ పాలెపు వెంకట సూర్యగోపాలము పంతులుగారును, కఠోపనిషత్తును మ॥ రా॥ శృంగారకవి సర్వారాయుడు పంతులుగారును తెనుగున పద్యకావ్యములుగ రచించిరి. ఇప్పు డావిప్రాశి రామనాథరావుగారు కేనోపనిషత్తును పద్యకావ్యముగ రచించిరి. ప్రస్తుత మాంధ్రదేశమున గల సుప్రసిద్ధాంధ్ర కవులలో నాయన యొక్కరు.

ఉపనిషత్తునందు మొదట నున్న కేన శబ్దమును బట్టి యీ యుపనిషత్తునకీ నామము వచ్చినది. తలవకారశాఖకీ యుపనిషత్తు చెందియుండుటవలన దీనికి తలవకారోపనిషత్తను నామాంతరము కలదు. ఒక బ్రాహ్మణము యొక్క తొమ్మిదవ యధ్యాయ మీ యుపనిషత్తనియు, విరక్తుడగు వానికి బ్రహ్మవిచారము నిది ప్రశ్నోత్తర రూపమున దెల్పుచున్నదనియు శంకర భాష్యం ముదాహరింపబడి యున్నది. మొదటి యొని

మిది యధ్యాయమునందు హోమాదులు, ప్రాణో
పాసన విధానము తెలుపబడినవి దీనితో బ్రహ్మవిచా
ర మారంభ మగును.

దారాషుకో కేనోపనిషత్తును పారసీక భాష
యందు వ్రాయించెను. అంక్వెటిలు డూపెరాన్ ఫ్రెం
చి భాషయందును, రాజా రామమోహన రాయలు
మాక్సుముల్లరు లింగ్లీషునను, పోలీ మొదలగు వారు
జర్మను భాషయందును దీనిని వ్రాసియున్నారు.

కాకినాడ.
౨౦-౬-౩౧

దుగ్గిరాల సూర్యప్రకాశ రావు.

ఓమ్.

# కేనోపనిషత్తు.

—:o:—

## ప్రథమ ఖండము.

గీ. ప్రాణమానసములఁ దమ పనుల నుంచు
వీనుగన్నులఁ దమతమ విషయమునందు
వాక్కు నెంతయు దాని వ్యాపారమందు
వింతగాఁ గొల్పుచుండెడు వేలు పెవఁడు. ౧

గీ. అనుచు జిజ్ఞాసువగు శిష్యుఁ డడుగఁ గాను
యతని యాసక్తి కెంతయు నాత్మ మెచ్చి
చక్కగా బోధపడునట్టి చందమునను
బ్రహ్మవిదుఁడగు ఋషి యిట్లు పలుకఁ దొడఁగె.

గీ. కంటికిం గన్ను కర్ణంబుఁ గర్ణ మనుచు
వాక్కునకు వాక్కు ప్రాణంబుఁ బ్రాణ మనుచు
మనమునకుఁ గూడ బ్రహ్మమే మన నటంచుఁ

జేట తెల్లంబుగాను సద్ధీరు లౌటేఁగి
యమృతులై యుందు రిహలోక యాత్ర వీడి   3

గీ. కనులు వాక్కును గాని యూ మనసు గాని
కనఁగఁ గానఁగ లేని బ్రహ్మమ్ము గాంచు టెట్లు
దివ్యబ్రహ్మ స్వభావమ్ము దెలియకుండఁ
దెల్లముగ శిష్యకోటికిఁ దెలుపు టెట్లు?   ౪

గీ. కానఁబడు జగతి కంటెను గానరాని
కారణము కంటెఁ గూడను వేరుగాను
వెలయు నా బ్రహ్మమని తొంటి పెద్దలెల్లఁ
బలుకు చుండంగ వినియున్న వారము గద.   ౫

గీ. వాక్కునెద్దాని దెలుపంగ వలను పడదొ
వాక్కునెద్దాని చేతను బ్రకటితము లో
యదియె బ్రహ్మమ్ము తెలిసిర మైనయట్టి
దేదియును గూడ బ్రహ్మమ్ము గాదు నిక్క.

గీ. మనమునకు దేనిఁ దెలియంగ సమర్థ గాదొ
దేనిచే సత్యము గ మదిఁ దెలియఁ గలదొ.

యదియె బ్రహ్మమ్ము తదితర మైన యట్టి
దేదియును గూడ బ్రహ్మమ్ము గాదు వత్స. ౭

గీ. కనులు దేని స్వరూపముఁ గానలేవొ
కన్ను లెద్దానిచేతను గాంచఁ గలవొ
యదియె బ్రహ్మమ్ము తదితర మైన యట్టి
దేదియును గూడ బ్రహ్మమ్ము గాదు వత్స. ౮

గీ. వీనుఁ లెద్దాని వినుటకు వీలుగాదొ
వీను లెద్దాని చేతను వినఁ గలుగునొ
యదియె బ్రహ్మమ్ము తదితర మైన యట్టి
దేదియును గూడ బ్రహ్మమ్ము గాదు వత్స. ౯

గీ. తెలియఁ బ్రాణమ్ము దేని కాదరువు కాదొ
ప్రాణ మెద్దానిచేతను బ్రాణ మగునొ
యదియె బ్రహ్మమ్ము తదితర మైన యట్టి
దేదియును గూడ బ్రహ్మమ్ము గాదు వత్స. ౧౦

ఇది ప్రథమ ఖండము.

స మా ప్త ము .

# కేనోపనిషత్తు.

—:o:—

## ద్వితీయ ఖండము.

గీ. బ్రహ్మమును గంటి నిందు దేవతలయందు
ననుచుఁ జెప్పుట యొక గొప్ప యగును వత్స
యనుచుఁ బలికెను గురుని వాక్యార్థ మెల్ల
నేకతంబుగఁ జింతించి యెఱుఁగు వాఁడె
బ్రహ్మము నెఱింగితి నటంచుఁ బలుకఁ గలఁడు. ౧

గీ. ఏను బ్రహ్మమ్ము నెఱిఁగియు నెఱుఁగ ననుచు
ననెడు గురువర్యు వాక్యార్థమును నెఱుఁగు
బ్రహ్మచారికి నిజముగా భవ్యమైన
విమల బ్రహ్మ స్వరూపమ్ము వేద్య మగును. ౨

గీ. తెలియ దని బ్రహ్మవేత్త దాఁ బలుకుచుండు
పలుకు లెంతయు సత్యమె వఱలుచుండుఁ

దెలియ దను వాఁడె బ్రహ్మమ్ము దెలియుచుండు
దెలియ నను వాఁడె బ్రహ్మమ్ము దెలియకుండు.

గీ. బ్రహ్మమును నాత్మలోఁ జూచు బ్రహ్మవేత్త
యక్షయంబగు మోక్షంబు ననుభవించు
బ్రహ్మ సంబంధమైన నాత్మ బలముఁ గాంచు
నాత్మ విజ్ఞానమున మోక్షమనుభవించు. ౪

గీ. ఇచట నాత్మ స్వరూపమ్ము నెఱుఁగఁ జేరి
సత్యముగ నాశమొందు సంశయము లేదు
గాన భూతంబులం దెల్లఁ గ్రాలుచుండు
నద్వితీయైక బ్రహ్మమ్ము నాత్మఁ గాంచి
ధీరు లిహలోక మూర్తిను దీర్చి యవల
మోక్ష సామ్రాజ్య పదవిని బొందఁ గలరు. ౫

ఇది ద్వితీయ ఖండము.

సమాప్తము.

ఓం.

# కేనోపనిషత్తు.

## తృతీయ ఖండము.

గీ. ఆ పరబ్రహ్మ మహిమచే నమరు లెల్ల
నసురతతుల జయించి మహాహవమున
నా పరబ్రహ్మ మహిమను నాత్మ మఱచి
కాంచిన జయంబు తమదని గర్వపడిరి. ౧

గీ. అంతయును నెఱింగి బ్రహ్మ మా యమరులకును
దగిన మాలిన గర్వముఁ ద్రోలఁ దలఁచి
యక్షముగఁ బొడగట్టిన నద్ది చూచి
యేదియా భూత మిది యని యెంచి సురలు. ౨

గీ. పూజ్యమై యొప్పుచుండు నీ భూత మెదియొ
యరసి రమ్మని పంపిరి యగ్నిహోత్రు
నడిగఁ బరుగెత్తుకొని వచ్చు వహ్నిఁ జూచి
యక్ష మెఱుఁగఁగోరి నీ వెవ్వఁ డనుచు నడిగె. ౩

గీ. జాతవేదాఖ్యచేత విఖ్యాతుఁ డైన
యగ్ని నే నని గర్వించి యనలుఁ డనియె
నయిన నీ బల మెంతని యక్షు మడుగ
నవని నన్నింటి దహియింతు ననియె నగ్ని. ౪

గీ. అప్పు డొక గడ్డి పోచను నగ్ని ముందు
యక్షుఁ డిడి దీనిఁ గాల్పు మంచని[illegible] నగ్ని
తనుఁ గడఁగియు గడ్డిని గాల్ప లేక
గర్వమును వీడి వేల్పుల కడకు మరలి
యక్షు నెఱుంగఁ జాలనం చనియెఁ గీలి. ౫

గీ. పూజ్యమై యొప్పుచుండు నీ భూత మెదియొ
యరసి రమ్మని వాయువు నంపి రంత
నా[illegible]గున వచ్చె వాయువును జూచి
యక్షు డెలుఁగెత్తి నీ వెవ్వఁ డనుచు నడిగె. ౬

గీ. మాతరిశ్వాఖ్యచేత విఖ్యాతుఁ డైన
వాయు వే నని గర్వించి పలికె గాలి;
యయిన నీ బల మెంతని యక్షు మడుగ
నన్నిఁటిని బట్టి కదలింతు ననియె గాలి. ౭

గీ. అప్పు డొక గడ్డి పోచను ననిలు ముందు
యక్ష మిడి దీనిఁ గదలింపు మనిన గాలి
కదుఁ గడంగియు గడ్డిని గదప లేక
గర్వమును వీడి వేల్పుల కడకు మరలి
యక్షము నెఱుంగఁ జాలనం చనియె గాలి. ౮

గీ. పూజ్యమై యొప్పుచుండు నీ భూత మిది యె
యఱసి రమ్మని యింద్రునిఁ బంప నతఁడు
వడిగ బయ లెత్తుకొని యట వచ్చి చూడ
దృష్టి కా యక్ష మట్టి యదృశ్య మయ్యె. ౯

గీ. ఆ గగనమందె యపుడే యమర పతియుఁ
గాంతిచేఁ గ్రాలు నా హైమవంతి సుతను
నుమను దర్శించి కరకమలముల మోడ్చి
యక్ష మిది యేమి? తెలిపి తమ్మ యనుచు వేఁడె. ౧౦

ఇది తృతీయ ఖండము.

సమాప్తము.

ఓం.

# కేనోపనిషత్తు.

—:o:—

## చతుర్థ ఖండము.

గీ. యక్ష మిది బ్రహ్మ మాలింపు మమరనాథ
యసురుల జయించు శక్తి యీ కదియె యొసఁగె
ననుచుఁ బార్వతి యింద్రున కతిముదముగఁ
దెలుప బ్రహ్మస్వరూపముఁ దెలిసె నతఁడు. ౧

గీ. అగ్నియును వాయువును మఱి యమరపతియుఁ
దొలుత బ్రహ్మస్వరూపముఁ దెలిసి రట్లు
గానఁ దక్కిన వేల్పుల కంటె వార
లెంతయుఁ బ్రభావమున మించి యెసఁగుచుండ్రి.

గీ. వారిలోఁ దొల్త యక్షమ్ము బ్రహ్మమంచు
దేవనాథుండె యుమచేతఁ దెలిసెఁ గాన
నతఁడె మహిమను నెల్ల దేవతల మించి
ప్రోలుచున్నాఁడు విశ్వవిఖ్యాతుఁ డగుచు. 3

గీ. మెఱసి మిఱుమిట్లు గొలిపెడు మెఱవు మాడ్కిఁ
బ్రకటమై మాయమగు తెప్ప పాటు లోన
తాన బ్రహ్మ స్వరూపముగా గాంచు టరిది
యిదియె బ్రహ్మోపదేశమై యొసఁగు వత్స. ౪

గీ. బ్రహ్మమును బొందవలె నని భావమందు
దృఢతరం బగు సంకల్ప మొసఁగువాఁడు
బ్రహ్మమునకు సమీపమై వఱలు ననుట
ప్రత్యగాత్మోపదేశమై పరఁగు వత్స. ౫

గీ. ప్రాణులకుఁ బొందఁ దగినది బ్రహ్మ మనుచు
నెంచి తద్బ్రహ్మమును నుపాసించు వాఁడు
జేరి యుండంగఁ బ్రాణులు గోరుచుంద్రు
బ్రహ్మమును జేరఁ గోరను పగిది వత్స. ౬

గీ. దేవ! యుపనిష దర్థముఁ దెలుపుఁ డనుచు
నమల భక్తిని నన్నుఁ జేరి యడుగు శిష్యు
నతి కఠినమైన యుపనిష దర్థమెల్లఁ
దెలిపినాఁడను జక్కఁగాఁ దెలియు వత్స. ౭

గీ. బ్రహ్మమును బొంద వాంఛించు వారలకును
దపము, కర్మము, దమమును దగిన పనులు
వేద వేదాంగ సత్యముల్ విమలమయిన
బ్రహ్మ విద్యకు నెలవులై పరఁగు వత్స. ౮

గీ. బ్రహ్మ విద్యను పైఁ జెప్పఁ బడినయట్లు
తెలిసికొను వాఁడు పాపముల్ దొలఁగిపోయి
శ్రేష్ఠమై శాశ్వతంబుగఁ జెలఁగుచుండు
స్వర్గలోకాన వసియించు సతతు వత్స. ౯

ఇది చతుర్థ ఖండము.

సర్వము

సమాప్తము.

ధర్మసాధనీ ముద్రాలయము, కాకినాడ.